జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

నిజామాబాద్ | సోమవారం 8 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 126 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# మృగశిర కార్తి ప్రారంభం





- ఋతుపవనాలు ఆరంభం
- తెలంగాణ చేప కొర్రమీను
- వాతావరణంలో మార్పులు
- తొలకరి వానలు ప్రారంభం
- వ్యవసాయ పనులు ఆరంభం

2

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ శిక్షణ, సమీక్షా సమావేశం



కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఎలు) మరియు పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేక శిక్షణ, సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్, టీపీసీసీ అధికార ప్రతినిధి, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. బీఎల్ఏలే పార్టీకి బలమైన పునాది. ఓటర్ జాబితాలో సవరణలు చేయడానికి కానీ ఓటర్ లిస్టులో కొత్తవారిని చేర్చడానికి ( బి ఎల్ ఎ) ఉన్న అధికారం, ముఖ్యమంత్రి కూడా లేదు.



## గ్రామదేవతలకు బోనాలు

రామారెడ్డి మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు, అదేవిధంగా గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు బోనాలు తీయడం జరిగింది. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడం జరిగింది. గ్రామంలో పండుగ ఘనంగా ఉత్సాహంగా ఉల్లాసంగా భక్తి శ్రద్ధలతో బంధువుల సమక్షంలో వాతావరణం నెలకొంది.గ్రామంలో గ్రామదేవతలైన ఊళ్లే పోచమ్మ, నల్లపోచమ్మ, పోలేరమ్మ. నాయకమ్మ, ముత్యాలమ్మ, అమ్మవార్లకు బోనాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభా వాతావరణంతో కళకళలాడాయి. బోనాల పండుగ గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావనకు ప్రతీకగా నిలుస్తుందని మున్నూరు కాపు సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండగను ఘనంగా జరిపించారు. ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు ప్రత్యేక బోనాలు సమర్పించి తమ కృతజ్ఞతను తెలియజేశారు.

## బీర్కూర్‌లో సైబర్ మోసం.. రూ.95 వేలు పోగొట్టుకున్న యువకుడు



నస్రుల్లాబాద్ జూన్ 7: సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బీర్కూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు రూ.95వేలు పోగొట్టుకున్నాడు. బీర్కూర్ గ్రామానికి చెందిన మజార్ అనే యువకుడు బీర్కూర్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మే నెల 2న వాట్సాప్ గ్రూపులో ఆర్టీవో చలాన్ లింక్ వచ్చింది. యువకుడు ఆ లింక్ ని ఓపెన్ చేసి లింక్ అడిగిన వివరాలను నమోదు చేశాడు. జూన్ 3న తన ఖాతాలో రూ. లక్ష నగదును జమ చేశాడు. జూన్ 6న సాయంత్రం యువకుడి ఖాతాలో నుండి ఆరు దఫాలుగా మొత్తం రూ.95 వేల నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారు. నగదు పోయిన వివరాలు మెసేజ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బీర్కూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, 1930కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## గూడెం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

- ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం - గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై విస్తృత చర్చ
- సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ పిలుపు



# క్యాసంపల్లి గ్రామ పంచాయతీ
# సెక్రెటరీ స్రవంతికి వీడ్కోలు

**గ్రామాభివృద్ధిలో చెరగని ముద్ర వేసిన అధికారిణికి గ్రామ ప్రజల సన్మానం**
**సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు**
**నూతన సెక్రెటరీ చంద్రకళకు స్వాగతం పలికిన గ్రామ ప్రజలు**





**కామారెడ్డి రూరల్, జూన్ 07 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామ పంచాయతీలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి విశేష సేవలు అందించిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్రవంతి బదిలీపై ఇతర గ్రామానికి వెళ్తున్న సందర్భంగా ఆదివారం గ్రామంలో ఘన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై ఆమె సేవలను స్మరించుకుంటూ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి స్రవంతి గ్రామాభివృద్ధిని తన బాధ్యతగా భావించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పన్నుల వసూళ్లు, గ్రామ పంచాయతీ పరిపాలనలో పారదర్శకత వంటి అంశాల్లో ఆమె ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఓర్పుతో విని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఆమె పాత్ర ప్రశంసనీయమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో స్రవంతి చేసిన కృషి మరువలేనిదని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ అభివృద్ధికి స్రవంతి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన అధికారిణిగా ఆమె నిలిచిపోయారని కొనియాడారు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ఆమె చూపిన చొరవ గ్రామానికి ఎంతో మేలు చేసిందని తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పంచాయతీ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించిన అధికారిణిగా స్రవంతి గుర్తింపు పొందారని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పగలు రాత్రి అనే తేడా లేకుండా కృషి చేశారని కొనియాడారు. పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆమె చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి స్రవంతి అందించిన సహకారం ఎంతో విలువైనదని తెలిపారు. మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ముందుండేవారని చెప్పారు. గ్రామంలో మహిళా సాధికారతకు ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు. గ్రామ యువకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు, హరితహారం కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో స్రవంతి చూపిన అంకితభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరినీ కలుపుకొని పనిచేయడం ఆమె ప్రత్యేకత అని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు స్రవంతిని శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. జ్ఞాపికను బహూకరించి ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు భావోద్వేగానికి లోనై ఆమె సేవలను స్మరించుకున్నారు. వీడ్కోలు సభలో మాట్లాడిన స్రవంతి, క్యాసంపల్లి గ్రామ ప్రజలు తనకు అందించిన ప్రేమాభిమానాలు జీవితాంతం గుర్తుండిపోతాయని అన్నారు. గ్రామ ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల మద్దతుతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయగలిగానని పేర్కొన్నారు. తన పదవీకాలంలో అందరూ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బదిలీ అయినప్పటికీ క్యాసంపల్లి గ్రామంతో తన అనుబంధం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై క్యాసంపల్లి గ్రామానికి నూతనంగా వచ్చిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రకళను గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తానని చంద్రకళ తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, నూతన గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి స్రవంతికి గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.

## ప్రపంచ సైకిల్ దినోత్సవం

“ఫిట్ ఇండియా మూవ్‌మెంట్” సైక్లింగ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 07. (ప్రజాజ్యోతి)** ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో “హరిత భవిష్యత్తు కోసం సైక్లింగ్” అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ సైక్లింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో ఫిట్ ఇండియా ఉద్యమం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే సైక్లింగ్‌ను ప్రజల్లో ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సైక్లింగ్ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు పచ్చని పర్యావరణాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రభుత్వ అధికారులు , వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ సైక్లింగ్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వి గిరి, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, , క్రీడా సంఘాల సభ్యులు , యువత తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం మాట నిలబెట్టుకున్న గాలి అనిల్ కుమార్



**బాన్సువాడ ఆర్ సి జూన్ 7 ప్రజా జ్యోతి హైదరాబాద్**, కోకాపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ తెలిపారు. భవన నిర్మాణ పనులను ఆయన ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపు సమాజానికి ఆత్మగౌరవ చిహ్నంగా నిలిచే ఈ భవన నిర్మాణానికి ఇచ్చిన హామీని గాలి అనిల్ కుమార్ నిలబెట్టుకుంటూ పనులను వేగవంతంగా చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం పునాదుల కోసం గుంతలు తవ్వడం, బండరాళ్లను తొలగించడం, జేసీబీలతో స్థలాన్ని శుభ్రపరచడం, పిల్లర్ల నిర్మాణానికి అవసరమైన స్టీల్‌ను సైట్‌కు తరలించడం వంటి పనులు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు. మున్నూరు కాపు సమాజానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు ఒక్కో ఫ్లోర్ నిర్మాణ బాధ్యతను స్వీకరించి భవన నిర్మాణానికి సహకరించాలని ఉగ్గే శ్రీనివాస్ పటేల్ పిలుపునిచ్చారు. పోటీతత్వంతో ముందుకు వచ్చి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే, ఈ భవనం నిర్మాణం మున్నూరు కాపుల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభమైన తర్వాత ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి అయ్యేలా అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కో–కన్వీనర్లు అమరం శ్యామ్ కుమార్, డోంగ్లి శ్రీనివాస్, సరప్ శ్రీకాంత్, పత్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు. మున్నూరు కాపు సమాజ అభివృద్ధికి ఈ భవనం ఒక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్
## శిక్షణ, సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహణ.





కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఎలు) మరియు పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేక శిక్షణ, సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్, టీపీసీసీ అధికార ప్రతినిధి, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. బీఎల్ఏలే పార్టీకి బలమైన పునాది. ఓటర్ జాబితాలో సవరణలు చేయడానికి కానీ ఓటర్ లిస్టులో కొత్తవారిని చేర్చడానికి ( బి ఎల్ ఎ) ఉన్న అధికారం, ముఖ్యమంత్రి కూడా లేదు. బీఎల్ఏ ప్రాధాన్యత బూత్ లెవెల్ ఏజెంట్ (బి ఎల్ ఎ) అనేది పార్టీకి కళ్లూ, చెవులూ వంటిదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి వ్యవస్థ అత్యంత కీలకమని అన్నారు. ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని ఓటర్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు జాబితాలో తప్పులు, లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిచేసే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలు బలోపేతం కావాలంటే బీఎల్ఏలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి బూత్ స్థాయి నిర్మాణమే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ. ఓటరు జాబితాపై అప్రమత్తత అవసరం. ఎన్నికల విజయానికి బూత్ స్థాయి నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలపై బీఎల్ఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామాలు, కాలనీలు, వార్డుల స్థాయికి తీసుకెళ్లడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను మరింత బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

టీపీసీసీ స్పోక్ పర్సన్, బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ. బీఎల్ఏ బాధ్యతలు, విధులపై సమగ్ర శిక్షణ ఇవ్వడం, రాజ్యాంగాన్ని కాపాడటానికి. బీఎల్ఏల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, డిజిటల్ విధానాల వినియోగం తదితర అంశాలపై సమగ్ర శిక్షణ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇస్తున్నాం. ప్రతి బీఎల్ఏ తన బూత్ పరిధిలోని ప్రతి కుటుంబంతో సంబంధాలు కొనసాగించాలని, కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయించడంతో పాటు అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించే బాధ్యత బీఎల్ఏలపై ఉంటుందని వివరించారు. ఓటరు జాబితా పరిరక్షణ, ఓటర్లతో నిరంతర సంబంధాలు, పార్టీ కార్యక్రమాల ప్రచారం, ప్రజా సమస్యల గుర్తింపు, ఎన్నికల సమయంలో సమర్థవంతమైన నిర్వహణ వంటి అంశాల్లో బీఎల్ఏలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సందీప్, కౌన్సిలర్లు అంజాద్, లడ్డు, అఖిల, ఫెరోజ్ సుల్తానా, కళ్లెం సావిత్రి, యూనుస్, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొనె శ్రీనివాస్, సుదర్శన్, మండల అధ్యక్షులు కృష్ణ రావు, నరేందర్ రెడ్డి, రాజగౌడ్, నౌసిలాల్, శ్రీనివాస్, రమేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు కన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

5లక్షల ఎల్.ఓ.సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి )**జూన్ 7 నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. డిచ్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఫర్జానా బేగం అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో రూ.5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులలకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు.ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు కాగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఎన్నిక

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి వెల్లడి



**సదాశివనగర్, జూన్ 07(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులను ఎన్నిక చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని యాచారం, లక్ష్మీ నాయక్ తండ, పూర్యా నాయక్ తండ, సజ్జ నాయక్ తండ, తుక్కుజి వాడి, గ్రామాల అధ్యక్షులను ఎన్నిక చేసినట్లు తెలిపారు. గ్రామ అధ్యక్షులను ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశానుసారం నియమించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్, ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షులు సురేందర్ నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బానోత్ గణేష్, సర్పంచ్ ప్రమీల–మోహన్, బానోత్ ప్రకాష్, మండల యూత్ అధ్యక్షులు శ్యాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వడ్ల రాజేందర్, కార్యకర్తలు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అరుదైన అవకాశం

**జూన్ 9న రాజంపేటలో సీజీఆర్ఎఫ్ ప్రజావినతి వేదిక**

**బిబిపేట, దోమకొండ, భిక్కనూర్, రాజంపేట మండలాల విద్యుత్ వినియోగదారులు తప్పక హాజరు కావాలి**

**సమస్యలను నేరుగా ఫోరం సభ్యుల దృష్టికి తీసుకెళ్లే సువర్ణావకాశం**

**కామారెడ్డి రూరల్ జూన్ 7 (ప్రజాజ్యోతి):** విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు అరుదైన అవకాశాన్ని కల్పిస్తూ తెలంగాణ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో "విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన రాజంపేట సెక్షన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు దోమకొండ సబ్ డివిజన్ ఏ.డి.ఈ సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను నేరుగా కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) సభ్యులకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావినతి కార్యక్రమానికి సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ మరియు టెక్నికల్ మెంబర్ చవాన్ జయవంతరావు, ఫైనాన్స్ మెంబర్ శేర్ల సత్యనారాయణ, ఫోర్త్ మెంబర్ మర్రిరాజా గౌడ్ హాజరై వినియోగదారుల నుండి వినతులు స్వీకరించి సంబంధిత అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలకు ఆదేశాలు జారీ చేయనున్నారు. దోమకొండ సబ్ డివిజన్ పరిధిలోని బిబిపేట, దోమకొండ, భిక్కనూర్ నార్త్, భిక్కనూర్ సౌత్ మరియు రాజంపేట మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన వినియోగదారులు విద్యుత్ సేవలకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను లిఖితపూర్వకంగా లేదా ఆధారాలతో సమర్పించవచ్చని తెలిపారు.

విద్యుత్ బిల్లులలో లోపాలు, అధిక బిల్లింగ్, మీటర్ రీడింగ్ సమస్యలు, కొత్త విద్యుత్ కనెక్షన్ల మంజూరు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం, తక్కువ వోల్టేజ్ సమస్యలు, తరచూ విద్యుత్ సరఫరా అంతరాయం, స్తంభాలు, తీగల మార్పిడి, వ్యవసాయ కనెక్షన్లు, గృహ మరియు వాణిజ్య విద్యుత్ సేవలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై వినియోగదారులు తమ ఫిర్యాదులను నేరుగా ఫోరం సభ్యులకు అందజేయవచ్చని వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో సీజీఆర్ఎఫ్ ఈ విధమైన ప్రజావినతి కార్యక్రమాలను నిర్వహిస్తోందని అధికారులు పేర్కొన్నారు. వినియోగదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా విద్యుత్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా ఏ.డి.ఈ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను సంబంధిత కార్యాలయాలకు పలుమార్లు వెళ్లకుండా ఒకే వేదికపై ఉన్నతాధికారుల సమక్షంలో వినిపించి పరిష్కారం పొందే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుందని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపార వర్గాలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని ఆయన సూచించారు. అలాగే సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యుత్ సేవల మెరుగుదలకు తమ సూచనలు అందించాలని కోరారు. విద్యుత్ వినియోగదారుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సీజీఆర్ఎఫ్ సభ్యులు మరియు విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# గూడెం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం -**

**గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై విస్తృత చర్చ**

**సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ పిలుపు**



**కామారెడ్డి, రూరల్ జూన్ 7(ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండల పరిధిలోని గూడెం గ్రామంలో శని వారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడంతో పాటు గ్రామాభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ఈ గ్రామసభను నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, అవసరాలు, సూచనలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు.

గ్రామసభకు అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అనేది ప్రజల సహకారం లేకుండా సాధ్యం కాదని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధిదీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధి, పచ్చదనం పెంపు వంటి అంశాలకు గ్రామపంచాయతీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను గ్రామసభలో చర్చించి ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజలు తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రద్ధగా విని వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చింది. గ్రామంలో పరిశుభ్రత, హరితహారం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు. యువత, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజలు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో ప్రత్యేక గ్రామసభ విజయవంతంగా ముగిసింది. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థ అమలు, అభివృద్ధి పనుల వేగవంతానికి ఈ గ్రామసభ ఉపయోగపడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామదేవతలకు బోనాలు





**రామారెడ్డి జూన్ 07(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు, అదేవిధంగా గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు బోనాలు తీయడం జరిగింది.భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడం జరిగింది. గ్రామంలో పండుగ ఘనంగా ఉత్సాహంగా ఉల్లాసంగా భక్తి శ్రద్ధలతో బంధువుల సమక్షంలో వాతావరణం నెలకొంది.గ్రామంలో గ్రామదేవతలైన ఊళ్లే పోచమ్మ, నల్లపోచమ్మ, పోలేరమ్మ. నాయకమ్మ, ముత్యాలమ్మ, అమ్మవార్లకు బోనాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభా వాతావరణంతో కళకళలాడాయి. బోనాల పండుగ గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావనకు ప్రతీకగా నిలుస్తుందని మున్నూరు కాపు సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండగను ఘనంగా జరిపించారు. ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు ప్రత్యేక బోనాలు సమర్పించి తమ కృతజ్ఞతను తెలియజేశారు.

ఈ సందర్భంగా మహిళలు కొత్త కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించి, మరికొందరు ఇత్తడి, రాగి, బిందెలతో వాటిలో అన్నం, పాలు, బెల్లంతో నైవేద్యం సిద్ధం చేసి అమ్మవారికి నైవేద్యం తో పాటు సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై బోనాలు మోసుకుంటూ డప్పు వాయిద్యాల నడుమ డీజే సప్పుడు తో పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా గ్రామ దేవాలయాలకు చేరుకున్నారు. గ్రామ వీధులన్నీ భక్తి గీతాలు, భక్తి పాటలతో మారుమోగాయి.అమ్మవారికి బోనాలతో పాటు పట్టు వస్త్రాలు, గాజులు, కొబ్బరికాయలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక మొక్కులు చెల్లించారు. బోనాల ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల మోత, పోతరాజుల నృత్యాలు, శివసత్తుల ఆటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళారూపాలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు. గ్రామ దేవతల ఆశీస్సులతోనే గ్రామాల్లో శాంతి, సుభిక్షాలు నెలకొంటాయని విశ్వసిస్తున్నామని తెలిపారు. బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని, ఈ వేడుకలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. భక్తి భావంతో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, వ్యవసాయంలో సమృద్ధి కలగాలని, గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో బోర్‌వెల్ నిర్మాణ పనులకు శ్రీకారం

5వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ



**కామారెడ్డి రూరల్, జూన్ 07(ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో 5వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్ నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని 5వ వార్డులో గత కొంతకాలంగా తాగునీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో గ్రామ ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కొత్త బోర్‌వెల్ తవ్వక పనులను ప్రారంభించారు. బోర్‌వెల్ ఏర్పాటు ద్వారా వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగి, నిత్యావసరాలకు తగిన నీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డుకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, గ్రామంలో ఎక్కడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మ సిద్దరాములు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామంలో అవసరమైన చోట్ల మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న-లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ ఆనందరావు, రాజా గౌడ్, రామా గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు రుక్సానా బేగం, అనుమల రాము, గోపాల్, ఆసం శ్రీనివాస్, ఇతర వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టిన ఈ బోర్‌వెల్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం 5వ వార్డు ప్రజలకు తాగునీటి సమస్య నుంచి గణనీయమైన ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇండియన్ ఆర్మీకి (అగ్నివీర్) ఎంపికైన సత్యశోధక్ విద్యార్థికి సత్కారం




**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 7** భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికైనా సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి బాడాల వర్షిత్ ను ఆదివారం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శాలువా, ప్రత్యేక జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థి దేశ రక్షణ బాధ్యతలను స్వీకరించే స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమని, దేశసేవకు అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదల మరియు దేశభక్తితో ముందుకు సాగితే ఏలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సాధించిన ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, దేశసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య కేసులో 10 మంది రిమాండ్

నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి: ధర్పల్లి మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన కుంట గంగాధర్ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, ఇందుకు కారకులైన 10 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# మృగశిర కార్తి ప్రారంభం

రుతుపవనాలు ఆరంభం
తెలంగాణ చేప కొర్రమీను
వాతావరణంలో మార్పులు
తొలకరి వానలు ప్రారంభం
వ్యవసాయ పనులు ఆరంభం







**రామారెడ్డి జూన్ 07 (ప్రజా జ్యోతి)** నేటి నుండి మృగశిర కార్తి ప్రారంభం రైతుల వ్యవసాయ పనులు ప్రారంభించుకునే శుభ సూచిక రుతుపవనాలు ప్రారంభమవుతాయి. కర్షకులకు వ్యవసాయ పనులు ప్రారంభం.తెలుగు పంచాంగం ప్రకారం, సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తిక పిలుస్తారు. రోహిణి కార్తె ముగింపు పలుకుతూ
మృగశిర కార్తె ప్రారంభం జరుగుతుంది. జూన్ 8 నుంచి మృగశిర కార్తె ప్రారంభమవుతుందిరోహిణి కార్తె ముగింపు,

**మృగశిర కార్తె ప్రారంభం..!**

మృగశిర కార్తె ప్రాముఖ్యత తొలకరి వర్షాలు ఈ కార్తె ప్రవేశంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి, నైరుతి రుతుపవనాలు ప్రారంభమవుతాయి తొలకరి పులకరింపులను మోసుకొచ్చే 'మృగశిర కార్తె' చేపలను తినడం ఆనవాయితీ.అన్నదాతలు వ్యవసాయ పనులకు సిద్ధమవుతారు.

**మృగశిర కార్తె ప్రారంభం చేపల తో భోజనం..!**

మృగశిర కార్తె అనగానే అందరికీ గుర్తొచ్చేది చేపలు. చేపలు, చింత చిగురు తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని నమ్ముతారు తొలకరి పులకరింపులను మోసుకొచ్చే 'మృగశిర కార్తె'చేపలను వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను నివారించే శక్తి చేపల్లో ఉంటుందని పెద్దల నమ్మకం తొలకరి పులకరింపులను మోసుకొచ్చే చేపలను తింటారు.మృగశిర కార్తె రోజున చేపలు శాఖాహారుల అతి ప్రీతిగా తింటారు.

**ఈ కార్తి రోజు శాఖాహారులకు..!**

మృగశిర కార్తి ప్రారంభం రోజు చేపలు తినని వారు బెల్లం, ఇంగువ కలిపి తింటారు. ఇది శరీరంలో వేడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

**వాతావరణం లో మార్పు..!**

మృగశిర పలకరింపుతో పుడమి తల్లి పులకిస్తుంది. గత కార్తిలో గ్రీష్మ తాపంతో వేడెక్కిన భూమి కొంత చల్లబడుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించి, ఆరోగ్యకరమైన వర్షాకాలానికి ఆహ్వానం పలికేదే మృగశిర కార్తె.

**మృగశిర కార్తె ఇలా..!**

తెలుగు పంచాంగం ప్రకారం సూర్యుడు మృగశిర నక్షత్రంలో ప్రవేశించే కాలాన్నే మృగశిర కార్తె అంటారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో మృగశిర కార్తె ప్రారంభం అవుతుంది.ఈ ఏడాది లో జూన్ 8వ తేదీ సూర్యుడు మృగశిర నక్షత్రంలో ప్రవేశించడంతో ప్రారంభమయ్యే మృగశిర కార్తె జూన్ 21, ఆదివారం వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో కురిసే తొలకరి జల్లులతో ప్రకృతి ఆహ్లాదంగా మారుతుంది. వర్షాకాలం ఆరంభాన్ని సూచించే మృగశిర కార్తెకు
తెలంగాణలో ప్రత్యేకత సంతరించుకుంటుంది.

**ఏరువాక కార్తె...!**

మృగశిర కార్తె ప్రారంభం కాగానే రోహిణి కార్తెలోని తీవ్ర ఎండల నుంచి ఉపశమనం లభించి, వాతావరణం చల్లబడుతుంది. రైతులు దుక్కి దున్నడం, విత్తనాలు చల్లడం వంటి వ్యవసాయ పనులకు ఈ కార్తెతోనే ప్రారంభిస్తారు. ఇందువల్ల రైతులు ఈ యొక్క కార్తీ ని ఇష్టంగ రైతులు ఏరువాక కాలం' అని కూడా పిలవడం విశేషం.

**మృగశిర కార్తె ప్రత్యేకత..!**

మృగశిర కార్తెలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి మందగిస్తుంది. ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే మృగశిర కార్తె ఆరంభం కాగానే శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ఆహారంలో చేపలు తినాలని పెద్దలు అంటారు. అయితే శాఖాహారులు మాత్రం బెల్లంలో ఇంగువ కలుపుకుని తింటారు. ఇది శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి వర్షాకాలంలో సోకే వ్యాధులను అడ్డుకుంటుందని నానుడి.

**వివిధ రకాల పేర్లతో..!**

మృగశిర కార్తె మొదటి రోజును దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మిరుగు, మిర్గం అనే పేర్లతో పిలుస్తారు.శాస్త్ర యుక్తంగా ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ఠా నక్షత్రం కు మృగశిరకు సుమారు 180 డిగ్రీల దూరంలో ఉండటం వల్ల ఆకాశంలో ఇంద్ర నక్షత్రం ప్రారంభం కాగానే వృతాసుర నక్షత్రం ముగుస్తుంది.ఈ క్రమంలో రుతుపవనాలకు, వర్షాలకు సూచన ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ఠ నక్షత్రంలో ఉదయించినప్పుడు సూర్యుడు మృగశిరలోకి ప్రవేశించడం వల్ల మృగశిరకార్తె ప్రవేశిస్తుంది. వర్షాలు కురుస్తాయని వరుణ దేవునిగా వర్ణిస్తారు.

**పచ్చదనం కు సంకేతం..!**

మృగశిర కార్తె తర్వాత రోళ్లను సైతం పగులగొట్టె ఎండలు తగ్గిపోతాయి. వర్షాలు మొదలవుతాయి. 15 రోజుల పాటు ఈ కార్తె ఉంటుంది. ఈ కార్తె రావడంతో వర్షాలు మొదలు కానున్న నేపథ్యంలో పలు వ్యాధులు వచ్చే అవకాశాలుంటాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినే సంప్రదాయం మన పూర్వీకుల నుంచి ఆనాదిగా వస్తోంది. ఎండాకాలం తర్వాత వాతావరణం చల్లబడటంతో మన శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీంతో శరీరంలో తిరిగి వేడి పెంచేందుకు చేపలు తింటారు. దీని వల్ల గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది.మృగశిర కార్తె ప్రారంభంతో వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. తొలకరి పలకరింపులతో భూమి పులకిస్తుంది. వాతావరణం ఆహ్లాదంగా పుడమి తల్లి పులకరించి తొలకరి జల్లులతో వాతావరణంలో మార్పుల వలన భూమి చల్లబడి పచ్చని వాతావరణం నెలకొంటుంది.

# నందివాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కనగళ్ళ బాలసాయిలు నియామకం

కాంగ్రెస్ శ్రేణుల ఘన సంబరాలు
గ్రామ అభివృద్ధే ధ్యేయమని నూతన అధ్యక్షుడి హామీ





**కామారెడ్డి రూరల్, మే 31 (ప్రజా జ్యోతి):** తాడ్వాయి మండలం నందివాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా యువ నాయకుడు కనగళ్ళ బాలసాయిలు నియమితులవడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. యువత, మహిళలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నూతన అధ్యక్షుడిని అభినందిస్తూ పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనగళ్ళ బాలసాయిలు, తనపై విశ్వాసం ఉంచి నందివాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న తనకు ఈ బాధ్యతలు దక్కడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను గ్రామ ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యమని బాలసాయిలు స్పష్టం చేశారు. నందివాడ గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యా సంస్థల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా పార్టీ కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని చెప్పారు. గ్రామంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక చర్యలు చేపడతానని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తానని, పార్టీ బలోపేతానికి యువతను మరింతగా భాగస్వామ్యం చేస్తానని బాలసాయిలు తెలిపారు. కార్యకర్తల కష్టం, అంకితభావంతోనే పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రజల మధ్య ఉండి సేవ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నందివాడ గ్రామ కాంగ్రెస్ కమిటీలను కూడా ప్రకటించారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కనగళ్ళ బాలసాయిలు, ఉపాధ్యక్షుడిగా నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పెద్ద రాములు, జనరల్ సెక్రటరీలుగా గుజ్జుల శివారెడ్డి, తాటిపాముల రవి గౌడ్ నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ కమిటీలో అధ్యక్షుడిగా గుమ్మడి హరీష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యనిర్వాహక యువజన అధ్యక్షుడిగా ఎల్కుల స్వామి బాధ్యతలు చేపట్టనున్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బండి రాజలింగం, ఉపాధ్యక్షుడిగా నరసయ్య, జనరల్ సెక్రటరీగా చిన్నాన్న రవి ఎంపికయ్యారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా నామరాజు, ఉపాధ్యక్షుడిగా మంగలి బాల నర్సింలు, జనరల్ సెక్రటరీగా తాటిపాముల భాస్కర్ నియమితులయ్యారు. మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ నజీర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా మొక్క రాజకుమార్, కోఆర్డినేటర్‌గా మారంగల్ల మహేష్, బీసీ సెల్ నాయకుడిగా తాటిపాముల పెద్ద రవి గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య సలహాదారులుగా భూమయ్య, చాటుమాకుల సాయి గౌడ్, జంగం మమత, నరేష్, ముక్క బాలయ్య తదితరులను నియమించారు. నూతన కమిటీల నియామకంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నాయకత్వంలో గ్రామానికి మరిన్ని అభివృద్ధి పనులు, నిధులు రానున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, రైతులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నందివాడ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీ పనిచేయాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

## ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలి



**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** బూత్ స్థాయిలో ఏజెంట్లు సైనికుల్లా పని చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. రూరల్ నియోజవర్గ పరిధిలోని 293 మంది కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు ాx= పై డిచ్ పల్లి పరిధిలోని అమృత గార్డెన్ లో ఆదివారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షకులు నాగరాజు గౌడ్, దుర్గేష్ గౌడ్, బోయ నగేష్ లు ఏజెంట్లకు విస్తృత స్థాయిలో శిక్షణ కల్పించారు. ాx= ప్రక్రియలో లోటుపాట్లు, విధివిధానాలు, ప్రక్రియ జరిగే తీరు, బూత్ లెవెల్ ఏజెంట్లకు గల విధులు, అధికారాలు, చట్టబద్ధ దరఖాస్తు తదితర అంశాలనుపై వివరించారు.వలస వెళ్లిన కుటుంబాలు, కొత్తగా వచ్చిన కుటుంబాల వివరాలను సేకరించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ఓట్లను కొల్లగొట్టి గెలవాలని యత్నాలు చేస్తుందని ఆరోపించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించి, ఏ ఒక్క ఓటు కూడా పోకుండా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు సమర్థవంతంగా పని చేయాలని, ాx= ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఎర్రన్న, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్,బాల్ రాజు, మోపాల్ సాయరెడ్డి, నవీన్ గౌడ్, చిన్నారెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వాసు, శ్రీనివాస్, జలందర్ , కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందల్వాయి మండల బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్సై సుమలతో ఘన సన్మానం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 7** ఇందల్వాయి మండల బంజారా సేవా సంఘం నూతన సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుమలత మేడంను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంఘ సభ్యులు పూలమాలలు వేసి శాలువతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి యువత సంక్షేమ విద్య ప్రోత్సహం కోసం బంజారా సేవా సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ ఎస్ఐ సుమలత మేడం సమర్థవంతమైన విద్య నిర్వహణకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్సై సుమలత మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజల సహకార ఎంతో అవసరం అని అన్నారు. బంజారా సేవా సంఘం అందించిన సన్మానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం సభ్యులు తుకారం నాయక్ సోమల నాయక్ రవీందర్ నాయక్ బాల్య నాయక్ గంగారం తండా సర్పంచ్ సంగీత దిలీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వర్షానికి నేలకొరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్,విద్యుత్ స్తంభం

రహదారిపై కూలిన భారీ వృక్షాలు






**రుద్రూర్,జూన్ 7 (ప్రజా జ్యోతి):**రుద్రూర్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఉరుములు,మెరుపులు,ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది.లింగంపల్లి శివారులోని పంట పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభం,ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగాయి.అలాగే రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలు కూలిపోవడంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.భారీ వర్షం కారణంగా మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి.రోడ్డుపై చెట్లు పడిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో రహదారిపై కూలిన చెట్లను తొలగించారు.అనంతరం ట్రాఫిక్‌ను పునరుద్ధరించి వాహనాల రాకపోకలను సజావుగా కొనసాగించారు.విద్యుత్ స్తంభం,ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పరిస్థితిని పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టారు.

# ఏఐజీడీఎస్‌యూ 10వ ద్వైవార్షిక మహాసభలు విజయవంతం

## కామారెడ్డి బ్రాంచ్ గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల సంఘానికి నూతన కమిటీ ఎన్నిక

### ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్యంగా పనిచేయాలని నాయకుల పిలుపు





**కామారెడ్డి రూరల్, జూన్ 7 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి బ్రాంచ్ తపాలా శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా పరిస్థితుల మెరుగుదల లక్ష్యంగా పనిచేస్తున్న ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యూ) 10వ ద్వైవార్షిక మహాసభలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. బ్రాంచ్ నలుమూలల నుంచి జీడీఎస్ ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. ఈ మహాసభలకు ఏఐజీడీఎస్‌యూ సర్కిల్ కార్యదర్శి జయరాజ్ ముఖ్య అతిథిగా హాజరై సంఘం చేపడుతున్న కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జరుగుతున్న ప్రయత్నాలపై వివరించారు. అలాగే ఆర్మూర్ డివిజన్‌కు చెందిన ప్రముఖ నాయకులు లింబాద్రి భిక్షపతి, రాజు, రాజారెడ్డి తదితరులు సభకు అధ్యక్షత వహించి ఉద్యోగుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు.
సమావేశంలో గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పదోన్నతుల అవకాశాలు, పెన్షన్ సౌకర్యాలు, వైద్య భద్రత, పని భారం తగ్గింపు, శాఖలలో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. కేంద్ర ప్రభుత్వం మరియు తపాలా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు సంఘం మరింత బలోపేతంగా పనిచేయాలని తీర్మానించారు.
అనంతరం నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. బ్రాంచ్ వ్యాప్తంగా వివిధ సబ్ ఆఫీసులు (ఎస్‌ఓలు), బ్రాంచ్ పోస్టాఫీసుల నుంచి వచ్చిన ప్రతినిధులు, సభ్యుల సమక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించారు. సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో ఎర్రపాడు గ్రామానికి చెందిన ప్రతాపరెడ్డిను జిల్లా అధ్యక్షుడిగా, వడ్లూరు గ్రామానికి చెందిన ఏబీపీఎం రాజును జిల్లా కార్యదర్శిగా, చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన రాంబాబును సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వివిధ బాధ్యతలకు పలువురు సభ్యులను ఎంపిక చేసి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ జీడీఎస్ ఉద్యోగులు తపాలా శాఖకు వెన్నెముకలాంటివారని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సర్కిల్ కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఉద్యోగుల హక్కులను కాపాడేందుకు అవసరమైతే ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉద్యోగుల ఐక్యతే సంఘ బలమని, ప్రతి సభ్యుడు సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి జీడీఎస్ ఉద్యోగి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా భద్రత, హక్కుల పరిరక్షణ కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.
జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సంఘం చేపట్టే కార్యక్రమాల్లో సభ్యులందరూ భాగస్వాములు కావాలని కోరారు. సహాయ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందించి సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ మహాసభల్లో జిల్లాలోని వివిధ పోస్టాఫీసులు, సబ్ ఆఫీసులు, శాఖల నుంచి వచ్చిన జీడీఎస్ ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు, పదవీ విరమణ చేసిన తపాలా సిబ్బంది, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం మొత్తం ఉద్యోగుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ, సంఘ బలోపేతంపై చర్చలతో సాగింది. చివరగా నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలుపుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మహాసభలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# నీటి కుంటలో ముగ్గురు చిన్నారు లు పడి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి







**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 7** భీంగల్‌లో జరిగిన విషాద ఘటన బాధాకరం బాధిత కుటుంబాలకు 18000 ఆర్థిక సహాయం అందజేత ప్రమాదానికి కారణం అయిన నీటి కుంట పరిశీలన బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని లింబాద్రి గుట్ట వద్ద నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న రెండు కుటుంబాలకు చెందిన ముగ్గురు చిన్నారులు శుక్రవారం ఆడుకోవడానికి వెళ్లి వారి గుడిసెల వెనుక ఉన్న కుంటలో పడి మృతి చెందడం తీవ్ర విషాదకరమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిన్నారులను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదన వర్ణనాతీతమని పేర్కొంటూ వారిని ఓదార్చారు. ఈ ఘటనలో కుమార్తె, కుమారుడిని కోల్పోయిన ఓ తల్లి తీవ్ర మనోవేదనతో అదే కుంటలో దూకేందుకు ప్రయత్నించగా ఆమె కాలికి గాయమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే చికిత్సకు సంబంధించిన ఎలాంటి బిల్లులు తీసుకోవద్దని వైద్యులకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, తహసీల్దార్ ఎంపీడీఓ, తదితర అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. ముఖ్యంగా వారికి పక్కా ఇళ్లు మంజూరు చేసే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రమాదానికి కారణం అయిన నీటి కుంటను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల ఇలాంటి విషాద ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా సంబంధిత కుంట చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయడం లేదా అవసరమైతే కుంటను పూడ్చివేయడం వంటి చర్యలను పరిశీలించాలని అధికారులకు సూచించారు . వెంటనే ఘటన స్థలాన్ని సందర్శించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలకు ఖర్చుల నిమిత్తం 18000 ఆర్థిక సహాయం అందజేశారు.

# రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ సేవలనీ విస్తరిస్తాం... బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్



**నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 7** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది శ్రీరామ్ చక్రవర్తి పటేల్ ఉద్ఘాటించారు తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తమ ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు కొత్తగా ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పొరేషన్ విధివిధానాలను త్వరలోనే అందరికీ అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు పూర్తిస్థాయి కార్యాలయం ఏర్పడ్డ తర్వాత మున్నూరు కాపులు ఎవరైనా సమస్యల పరిష్కారానికి తమ వద్దకు వస్తే ఆ దిశలో తమ వంతు సాకారం అందిస్తామన్నారు ప్రతి జిల్లాలో కాపు సంఘాలు కార్యాలయాల్లో కళ్యాణ మండపాల్లో కార్పొరేషన్ కు సంబంధించిన సమాచారాన్ని నోటీసులు ఏర్పాటు చేస్తామన్నారు ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రభుత్వ జీవో కాపులకు అందుబాటులో ఉన్న రెండు ఎకరాల వారి వసతి గృహాలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండమన్నారు జిల్లాలోని ఆయా సంఘాల ప్రతినిధులు దృష్టికి తీసుకు వస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ కాపు సోదరుల కుటుంబాల అభ్యున్నతికి జిల్లా కమిటీ ఎల్లప్పుడూ చెప్పారు కాపు విద్యార్థులు అందరూ రానించి వివిధ స్థాయిలో ప్రభుత్వం కావాలన్నారు ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐఎఫ్ఎస్సి తదితర కోర్సుల్లో చేరి ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి మెయిన్స్ పరీక్షల్లో అభ్యసించడానికి జిల్లా సంఘం కమిటీ సభ్యులతో సంప్రదించి ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తోట రాజశేఖర్ అధ్యక్షులు జిల్లా మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ అబ్బపూర్ రవీందర్ ప్రతిభ అవార్డ్స్ నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బుస ఆంజనేయులు నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య మాజీ జెడ్పిటిసి గోపి సంఘం కోశాధికారి సురేష్ ఉపాధ్యక్షులు = నరేష్ ఎ.హరిచరణ్ సలహాదారులు అబ్బాయి లింబాద్రి చిట్టి నారాయణరెడ్డి శేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు సల్ల సత్యనారాయణ అర్జున్ శేఖర్ మహిళ సెక్రటరీలు స్వర్ణలత ఎండల స్వప్న పట్టణంలోని వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బంటు బలరాం బుడుగు కిషన్ రెడ్డి కురువ నరసయ్య సంతోష్ సుదం సాయన్న మిద్దె రవికుమార్ కొరటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
సమావేశం అనంతరం ప్రతిభా పురస్కారాలు ఎస్ఎస్సి ఇంటర్మీడియట్ పీజీ సెట్ క్రీడల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రంతో గోల్డ్ మెడల్ శాలువాతో సత్కరించడం జరిగింది ముందుగా రెంజర్ల జిగిషా పటేల్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధులను గౌరవ అతిథులను కూడా ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో పాటలతో మంత్రము ముగ్ధుల్ని చేసిన లింగం అర్సపల్లి గారిని 50 వేల తో సత్కరించారు

# బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 6** సిరికొండ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు ప్రతిష్టాత్మకమైన బాసర త్రిబుల్ ఐటీ ప్రవేశ పరీక్షలో మన పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికై పాఠశాల కీర్తిని 2025-2026 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులు గాండ్ల అభిజ్ఞ, వేంపల్లి శ్రీజ, కీసాపురం ప్రణతి, రోశీడ్లవైష్ణవి, గూగుల్లోత్ శివంజలి, మలావత్ యువరాజ్, విద్యార్థులు ప్రతిభ చాటి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి నందుకు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కాంతమ్మ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థుల కష్టానికి ఉపాధ్యాయుల పర్యవేక్షణ తోడ్పడం వల్లే ఈ విజయం సాధ్యమైంది అని వారు పేర్కొన్నారు విజయం సాధించిన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు

# మెండోరా మండలంలో గంగపుత్రలకు బారి చేప



**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 7** మెండోరా మండలంలో ఈరోజు మృగశిల కార్తె (మిరిగు) కావున చేపలు తినటానికి ఆనవాయితీగా ఉంటది కావున ప్రతి గ్రామంలో చేపలు స్థానిక గంగపుత్రులు చేపలు అమ్ముతారు. మెండోరాలో గంగపుత్రులకు వల్లకు చిక్కిన 14 కే.జీ.ల చేప దొరికిందని సంతోషం వ్యక్తం చేసినారు. మాకు నీటి వనరుల మీద మా జీవనోపాధి బరంగా ఉంటుందిని చేపలు దొరికిన రోజే మా కుటుంబం గడుస్తుందని మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు ఉమేష్ కార్యదర్శి లక్కంపల్లి రాజేందర్ మరియు సొసైటీ గంగపుత్రులందరూ వారి బాధ చెప్పుకున్నారు.

# బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు













**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 6** సిరికొండ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు ప్రతిష్టాత్మకమైన బాసర త్రిబుల్ ఐటీ ప్రవేశ పరీక్షలో మన పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికై పాఠశాల కీర్తిని 2025-2026 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులు గాండ్ల అభిజ్ఞ, వేంపల్లి శ్రీజ, కీసాపురం ప్రణతి, రోశీడ్లవైష్ణవి, గూగుల్లోత్ శివంజలి, మలావత్ యువరాజ్, విద్యార్థులు ప్రతిభ చాటి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి నందుకు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కాంతమ్మ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థుల కష్టానికి ఉపాధ్యాయుల పర్యవేక్షణ తోడ్పడం వల్లే ఈ విజయం సాధ్యమైంది అని వారు పేర్కొన్నారు విజయం సాధించిన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

# మాజీ ఎంపీపీని పరామర్శించిన బి. ఆర్ . ఎస్. సీనియర్ నాయకులు రాజారామ్ యాదవ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 7** ఇందల్వాయి మాజీ ఎంపీపీ రమేష్ నాయక్ గారి కుమారుడు ఇటీవలే మరణించడంతో ఆయన కుటుంబాన్ని బీ. ఆర్. ఎస్. సీనియర్ నాయకులు రాజరా యాదవ్ ఆదివారం సాయంత్రం పరామర్శించారు. రమేష్ నాయక్ గారిని ఓదార్చే మనోధైర్యాన్ని నింపారు. ఎదిగిన కొడుకు కళ్ళముందే చనిపోవడంతో రమేష్ నాయక్ కు తీరనిలోటని ఎలా అన్నారు. మనోధైర్యం కోల్పోవద్దని ఆయన ఈ సందర్భంగా రమేష్ నాయక్ కు ఓదార్చారు రాజారాం వెంట బీ. ఆర్ . ఎస్. సీనియర్ నాయకులు పాశంకుమార్ మాజీ ఎంపీటీసీ సుధాకర్. శ్రీనివాస్. రాజ్ నాయక్ రవీందర్ తదితరులు ఉన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నంచర్లలో జామ తోట దగ్ధం



**పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో గోలి రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన జామ తోట ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. గ్రామ సమీపంలోని తన వ్యవసాయ భూమిలో రాజేందర్ రెడ్డి రెండు ఎకరాల్లో జామ తోటను సాగు చేశారు. ఆదివారం ఉదయం తోట పక్కనే వదులుగా ఉన్న తీగలు గాలికి చెట్టుకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి జామ తోటకు అంటుకున్నట్టు తెలిపారు. దీంతో రెండు ఎకరాల్లోని జామ తోట పూర్తిగా దగ్ధమైందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతు రాజేందర్ రెడ్డి కోరారు.

## ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన మేకల సౌమ్య అనే విద్యార్థిని బాసరలో ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించగా ఆమెను గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ధర్మారం మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన సౌమ్య 600 మార్కుల గాను 562 మార్కులు సాధించింది. సదరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చింది. దీంతో ఆదివారం విద్యార్థిని సౌమ్యను ఆ గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో స్థానికుడు మోతె వెంకటేష్, వార్డు సభ్యులు తోడేటి సాగర్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ విద్యార్థిని సౌమ్య ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత విద్యను ధర్మారం మోడల్ స్కూల్లో చదివి టెన్త్ లో 562 మార్కులు సాధించడం హర్షనీయమని అన్నారు. సౌమ్య తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో ఉండటం, తల్లి గ్రామంలో కూలీగా పనిచేస్తుందని వారి శ్రమను గుర్తించి రేయింబవళ్ళు కష్టపడి చదివి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించడం ఆనందదాయకంగా ఉందని ఆయన కొనియాడారు. విద్యార్థిని సౌమ్య స్ఫూర్తితో గ్రామంలోని మిగతా విద్యార్థులు టెన్త్ లో టాప్ మార్కులు సాధించి బాసరలో సీటు సాధించేందుకు ప్రయత్నించాలని సర్పంచ్ కనకయ్య సూచించారు.

## రామగుండం బల్దియాలో సండే సందడి.. ఆసనాలు.. ఆటలతో గడిపిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**కోల్ :** రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో హ్యాపీ సండే సందడి నెలకొంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆసనాలు.. ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. ఆరోగ్య కరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి 'హ్యాపీ సండే' కార్యక్రమం అవసరమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో కూడా ఈ హ్యాపీ సండే కార్యక్రమాన్ని గోదావరి నది లో చెత్త ఏరి వేసిన తరువాత క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా చేపట్టినట్లు చెప్పారు. డిజిటల్ స్క్రీన్స్ కు అలవాటు పడి శారీరక , మానసిక సామర్థ్యాన్ని పెంచే యోగా, క్రీడలలో ప్రజలు భాగస్వాములు కాకపోవడం వల్ల రోగాల బారిన పడి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు పెట్టు కోవాల్సిన దుస్థితి అలాగే అనేక ఇబ్బందులు పడే పరిస్థితి కూడా తలెత్తుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆరోగ్యం పై ఇప్పటికే కొంత మేర స్పృహ వచ్చిశీదని నగరంలోని మైదానాలలో చాలా మంది కనిపిస్తున్నారని అన్నారు. ఇది శుభ పరిమాణమని అన్నారు. రామగుండం నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దే ఎం ఎల్ ఎ ప్రయత్నం లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , నగర పాలక సంస్థ టీపీఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి మౌనిక , యోగా గురు గణేష్, వ్యాయమ ఉపాధ్యాయులు శోభారాణి, తిరుపతి,దావీద్ సీవోలు, ఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా యోగాతో పాటు కబడ్డీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు మెమెంటో, బహుమతుల ప్రదానం చేశారు.

## మృగశిర కార్తె సందర్భంగా రైతులకు హార్దిక శుభాకాంక్షలు

ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిలి రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు



**నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి)**జూన్ 7 మృగశిర కార్తె సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా అన్నదాతలకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయానికి మృగశిర కార్తె ఎంతో ముఖ్యమైనదని, ఈ సందర్భంగా రైతులు కొత్త ఆశలు, ఆకాంక్షలతో సాగు పనులను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు పండించిన పంటలు మంచి దిగుబడులు ఇవ్వాలని , నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి రైతు కుటుంబం సుఖసంతోషాలతో, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షిస్తూ మరోసారి మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోధనలో పోలీసులు కార్డెన్ సెర్చ్ 34.ద్విచక్ర వాహనాలు ఆటోలు ఆరు......





**ప్రజా జ్యోతి బోధన్.జూన్. 7..** బోధన్ పట్టణంలో మన ఊరు మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమాన్ని బోధన్ పట్టణ పోలీసులు. ఈరోజు సాయంత్రం బోధన్ రాకస్పేట్ లో గోసంబస్తీలో విస్తృత నిర్బంధ తనిఖీలు కార్టూన్ సెర్చ్ లో నిర్వహించారు ఈ తనిఖీలా 34 ద్విచక్ర వాహనాలు ఆరు ఆటోలను పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. బోధన్ ఏసీబీ శ్రీనివాస్ మాట్లాడుతూ పాల్పడకుండా అన్నారు పట్టణంలో కొత్త వ్యక్తులకు పరిమితం కల్పించే ముందు వారి యొక్క బయోడేటా తీసుకొని వారి వివరాలను స్వీకరించి ఆశ్రమం కల్పించాలన్నారు సైబర్ క్రైమ్ నేరల గురించి అప్రమత్తంగా వ్యవహరించాలని అలాగే మత్తు పదార్థాలకు చాలా దూరంగా ఉండాలని యువతకు సూచించారు. నేలపట్ల ప్రభుత్వం గా ఉండాలని బోధన్ పట్టణంలో ప్రతి కాలనీలో సీసీ కెమెరాలనుఆ మార్చుకోవాలని ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో. టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ ఎస్సై కృష్ణ భోజనం రాజశేఖర్ పోదాం రూరల్ సి ఐ. విజయ్ బాబు మరి పోలీస్ సిబ్బంది తదితరులు అందరూ పాల్గొన్నారు

## బొగ్గు నిల్వలను చూసేందుకు వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు.. అడ్డుకున్న పోలీసులు

**పెద్దపల్లి :** సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 సీఎస్పీలో ఉన్న బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అడ్డుకున్నారు. సింగరేణిలో భారీగా బొగ్గు మాయం అయ్యిందనే అంశంపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరే విధంగా ఆదివారం సాయంత్రం సి ఎస్ పీ కి వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు ను బొగ్గు నిల్వలను చూడకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గోదావరిఖనిలో జరుగుతున్న సింగరేణి పరిరక్షణ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన హరీష్ రావు బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన క్రమంలో పోలీసులు అక్కడికి వెళ్లకుండా భారీ బందోబస్తుతో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సింగరేణి ఆర్ జీవన్ లో సంస్థ చెప్పిన లెక్కల ప్రకారం 5 లక్షల టన్నుల బొగ్గు నిలువలు ఉండాల్సి ఉండగా 50వేలు కూడా లేదని తనకు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. అబద్ధాలను కప్పిపుచ్చుకోవడానికి పోలీసులు చూడకుండా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్‌లో సైబర్ మోసం.. రూ.95 వేలు పోగొట్టుకున్న యువకుడు

**నస్రుల్లాబాద్ :** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బీర్కూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు రూ. 95వేలు పోగొట్టుకున్నాడు. బీర్కూర్ గ్రామానికి చెందిన మజార్ అనే యువకుడు బీర్కూర్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మే నెల 2న వాట్సాప్ గ్రూపులో ఆర్టీవో చలాన్ లింక్ వచ్చింది. యువకుడు ఆ లింక్ ని ఓపెన్ చేసి లింక్ అడిగిన వివరాలను నమోదు చేశాడు. జూన్ 3న తన ఖాతాలో రూ. లక్ష నగదును జమ చేశాడు. జూన్ 6న సాయంత్రం యువకుడి ఖాతాలో నుండి ఆరు దఫాలుగా మొత్తం రూ. 95 వేల నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారు. నగదు పోయిన వివరాలు మెసేజ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బీర్కూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, 1930కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధానం. చేసిన మేయర్ ఉమారాణి కరాటే రమేష్...



**ప్రజా జ్యోతి బోధన్ , జూన్ 07..** ఓకీనవా కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రధాన మహోత్సవ కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. కరాటే మాస్టర్ సాయిలు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో కరాటే లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ చేతుల మీదుగా బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఉమారాణి దంపతులను మాస్టర్ సాయిలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, సీనియర్ కరాటే మాస్టర్ అశోక్ కుమార్, కరాటే విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పిల్లలు చేసిన విన్యాసాలను చూసి ఆనందించారు అలాగే ప్రతి పిల్లవాడు చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం ఎంతో ముఖ్యమని కరాటే మాస్టర్ చెప్పడం జరిగింది ఈ కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్స్ అందరూ పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ సేవలనీ విస్తరిస్తం..




**నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 7** నిజామాబాద్ కు విచ్చేసిన రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సాధారణంగా ఆహ్వానించి సన్మానించిన నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ.ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు అన్ని అభివృద్ధి చెందాలని ప్రతి కులం అభివృద్ధి చెందాలని ఆలోచనతో ఆయా కులాలకు కార్పొరేషన్ల చైర్మన్ లను నియమించడం జరిగిందని, ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమయ్యే పని అని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇద్దరి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు అన్ని సంక్షేమ పథకాలు అందుకోవడం లో గాని, అభివృద్ధి జరగడంలో గాని ముందంజలో ఉంటాయని, ప్రతి కులం యొక్క కార్పొరేషన్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి,రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, పంచాయతీ రాజ్ సంఘటన్ కమిషన్ మెంబర్ వేణుగోపాల్ యాదవ్, నుడా చైర్మన్ కేశవేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత, కార్పోరేటర్లు ప్రవీణ్ యాదవ్, నరేందర్, కో ఆప్షన్ నెంబర్ నరేంద్ర సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్కోల్ భారీ వర్షం బీభత్సం కుప్ప కూలిన భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు





**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 7** సిరికొండ మండల కేంద్రంలోని గడుకోల్ గ్రామంలో ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో ఈదురుగాలితో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది ఒకేసారి మారిన వాతావరణంతో కురిసిన వర్షానికి కామారెడ్డి టు భీమ్గల్ తీడఎ ప్రధానరోడ్డుపై భారీ వృక్షాలు రోడ్డుపై పడడం ద్వారా వాహనాలకు అంతరాయం ఏర్పడింది ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ పాలవర్గం అందుబాటులో ఉన్నగ్రామ ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి రోడ్డుపై పడ్డ భారీ వృక్షాలను జెసిబి సాయంతో తొలగించారు అలాగే గ్రామంలో వర్షాకాల సమయం కాబట్టి గ్రామస్తులు వర్షాకాల సమయంలో విద్యుత్ స్తంభాలును ముట్టుకోరాదని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సంద్ర శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## బిజినెస్

### దిగివస్తున్న బంగారం ధర.. వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

### కస్టమర్ల కోసం టీవీఎస్ కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# కొత్త కారు కొనాలనే వారికి గుడ్‌న్యూస్.. భారీ డిస్కౌంట్లు ప్రకటించిన కంపెనీలు!

**న్యూఢిల్లీ :** కొత్త కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇది మీకు శుభవార్త. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు ఒకేసారి భారీగా రాయితీని ఇస్తున్నట్టు ప్రకటించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్‌లు ఏకంగా తమ మాడళ్లపై రూ.2.15 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు వెల్లడించాయి. ఈ ఆఫర్లు ప్రస్తుత నెలకు మాత్రమే వర్తించనున్నాయని, వీటిని నగదు డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపింగ్ ఇన్సెంటివ్స్, లాయల్టీ రివార్డ్, కార్పొరేట్ ప్రయోజనాలు కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లపై రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపాయి.



**హ్యుందాయ్..**

హ్యుందాయ్ మోటర్స్ ఎంపిక చేసిన మాడళ్లపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. క్రెటా ఎస్‌యూవీని కొనుగోలు చేసిన వారికి లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..వెర్నాపై రూ.95 వేలు, అప్‌డేటెడ్ మాడల్‌పై రూ.55 వేలు, క్రెటా ఎలక్ట్రిక్ మాడల్‌పై రూ.85 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని ఆటోకార్ ఇండియా తాజాగా వెల్లడించింది. వీటితోపాటు గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.78 వేలు, అల్కాజర్‌పై రూ.75 వేలు, ఐ20, ఐ20 ఎన్ లైన్ మాడల్‌పై రూ.63 వేలు, ఎక్సటర్‌పై రూ.43 వేల డిస్కౌంట్, ఔరా మాడల్‌పై రూ.25 వేలు, వెన్యూపై రూ.5 ప్రయోజనాలు కల్పిస్తున్నది.

**టాటా మోటర్స్...**

పలు ప్యాసింజర్ వాహనాలపై రూ.55 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు టాటా మోటర్స్ ప్రకటించింది. ఈ ఆఫర్లు 2026లో విడుదలైన ఎస్‌యూవీలు, పంచ్, టియాగో మాడళ్లు ఉన్నాయి. వీటిలో నెక్సాన్‌పై రూ.55 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్న సంస్థ..కర్వ్‌పై రూ.55 వేలు, హారియర్, సఫారీ ఎస్‌యూవీపై రూ.45 వేల వరకు, అల్ట్రోజ్ రూ.40 వేల వరకు, టియాగోపై రూ.35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది.

**మారుతి కార్లపై**

మారుతి సుజుకీ కూడా రాయితీలను ప్రకటించింది. ఇన్విక్టో ఎంపీవీ పై రూ.2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు గ్రాండ్ విటారాపై రూ.1.35 లక్షల వరకు, ఇగ్నిస్‌పై రూ.45 వేలు, బాలెనోపై రూ.40 వేలు, ఎక్స్‌ఎల్‌ఆర్‌పై రూ.45 వేలు, జిమ్నీపై రూ.45 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.25 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. వీటిలో ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ డిస్కౌంట్లు ఇస్తున్నది.

# ఐటీ రిటర్నుల ఫైలింగ్‌కు వేళాయే..

ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ సీజన్ ప్రారంభమైంది. ఉద్యోగులు, ఇండివిడ్యువల్స్.. ఐటీఆర్-1 (సహజ్) ద్వారా, ఆడిట్ అవసరం లేని వృత్తి నిపుణులు, చిన్న చిన్న వ్యాపారాలు ఉన్న వ్యక్తులు ఐటీఆర్-4 (సుగమ్) తో ఆదాయ పన్ను శాఖ 'ఈ ఫైలింగ్' పోర్టల్ ద్వారా తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేయాలి. అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై) 2026-27కి సంబంధించి పన్ను మినహాయింపు పరిమితులు, పాన్‌తో ముడిపడి ఉన్న లావాదేవీలు, ట్యాక్స్ డిడక్షన్లు, టీడీఎస్ పరిమితులు, పెనాల్టీల రూల్స్‌లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. తమ ఐటీ రిటర్నులు దాఖలు చేసే ముందే ఉద్యోగులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు, మదుపరులు ప్రధానంగా వచ్చిన మార్పులను అర్థం చేసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ కింది మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత ట్యాక్స్ విధానంలో తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేసే వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్ (బీఓఐ)ల వార్షికాదాయంలో రూ.2.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు ఉన్న రెసిడెంట్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుంది.

80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు

అదే కొత్త పన్ను విధానంలో రిటర్నులు ఫైల్ చేస్తే సెక్షన్ 115 బీఏసీ కింద రూ.4 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

స్టాండర్డ్ డిడక్షన్

ఉద్యోగులు, పెన్షనర్లకు పాత పన్ను విధానంలో అయితే రూ.50,000 వరకు, కొత్త పన్ను విధానంలో రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ట్యాక్స్ విధానానికి మారడాన్ని ప్రోత్సహించేందుకు ఆ విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను ఎక్కువగా అనుమతించారు.

సెక్షన్ 80సీ కింద ఈ కింది పెట్టుబడులు, చెల్లింపులకు చేసే రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తారు.

పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ పెట్టుబడులు

ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహ రుణ అసలు చెల్లింపులు




'పాన్' ఎప్పుడు తప్పనిసరి?

బ్లాక్‌మనీకి చెక్ పెట్టేందుకు అధిక విలువ (హైవాల్యూ) కలిగిన లావాదేవీలకు 'పాన్' నంబర్ కోట్ చేయడాన్ని తప్పనిసరి చేశారు.

రూ.10 లక్షలకు మించిన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు

రూ.50,000 పైబడిన హోటల్, రెస్టారెంట్ల బిల్లులు

రోజువారీ నగదు డిపాజిట్లు రూ.50,000 మించితే

రూ.2 లక్షలకు మించిన వస్తు, సేవల కొనుగోళ్లు

రూ.2 లక్షలకు మించిన విదేశీ ప్రయాణ ఖర్చులు

# హ్యాట్రిక్‌తో చెలరేగిన షమీ.. మరోసారి సెలెక్టర్లకు సవాల్

భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఆటగాడు ఎవరైనా ఉన్నారా అంటే, అది మహ్మద్ షమీయే అని చెప్పాలి. ఎందుకంటే ఇతగాడు ఫార్మాట్లకతీతంగా ఎంత అద్భుతంగా రాణించినా, జాతీయ జట్టులోకి తిరిగి రాలేకపోతున్నాడు. హర్షిత్ రాణా లాంటి బౌలర్ ఏమీ సాధించకపోయినా, ప్రతిసారి జట్టులో దర్శనమిస్తున్న వేల, షమీకి జరుగుతున్న అన్యాయంపై కొందరు తీవ్రస్థాయిలో గళమెత్తుతున్నారు. హర్షిత్‌కు ఉన్న అర్హతలేంటి, షమీకి లేనివేంటి అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బీసీసీఐని, సెలెక్టర్లను, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను నిలదీస్తున్నారు. తాజాగా ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20 సిరీస్‌లతో పాటు ఆసియా క్రీడలకు భారత జట్టును ప్రకటించగా.. షమీకి మరోసారి మొండిచెయ్యే ఎదురైంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు



చేసినా, సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకోలేదు. తాను లేని భారత జట్లను ప్రకటించిన గంటల వ్యవధిలోనే షమీ హ్యాట్రిక్ వికెట్లు తీసి సెలెక్టర్లకు సవాల్ విసిరాడు. బెంగాల్ టీ20 లీగ్ 2026లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ టోర్నీలో సిలిగురి స్ట్రయికర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న షమీ.. రార్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో వరుస మూడు బంతుల్లో మూడు వికెట్లు తీశాడు. మొదటగా తన ఐపీఎల్ సహచరుడు షాబాజ్ అహ్మద్‌ను ఔట్ చేసిన షమీ.. ఆ తర్వాతి రెండు బంతుల్లో రోహిత్ కుమార్, దీపాంజన్ ముఖర్జీ వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. షమీ (4/27)తో పాటు కరణ్ లాల్ (3/36) అద్భుత బౌలింగ్ చేయడంతో రార్ టైగర్స్‌పై సిలిగురి స్ట్రయికర్స్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేయగా.. ఛేదనలో షమీ, కరణ్ లాల్ ధాటికి తడబడిన రార్ టైగర్స్ 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులకే పరిమితమైంది.

# సూర్యకుమార్ యాదవ్ రిటైర్మెంట్!?

భారత క్రికెట్‌లో కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ప్రస్థానం ముగిసింది. టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి సూర్యకుమార్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ తప్పించింది. అతడి స్థానంలో మరో ముంబై ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా క్రీడలకు ప్రకటించిన భారత జట్లలో సూర్యకుమార్‌కు కనీసం ఆటగాడిగా కూడా చోటు దక్కించుకోలేకపోయాడు. పేలవ ఫామ్ కారణంగానే సెలక్టర్లు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు ఆసియాకప్, టీ20 ప్రపంచకప్‌ను అందించినప్పటికి అతడి ఫామ్ మాత్రం దారుణంగా పడిపోయింది. ఐపీఎల్-2026లోనూ సూర్య రాణించలేకపోయాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన సూర్యకుమార్ 13 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 270 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ కారణాలతో అతడిని జట్టు నుంచి తప్పించారు.

**సూర్య రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?**

అయితే సూర్యకుమార్‌పై వేటు పడిన కొద్దిసేపటికే అతడికి సంబంధించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. "భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ వల్ల తీవ్ర నిరాశకు గురయ్యాను. అందుకే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను" అంటూ సూర్యకుమార్ పేరుతో ఉన్న ఒక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా స్క్రీన్‌షాట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే అది ఫేక్ పోస్ట్ అని తేలింది. ఏబఅతీమ్కుశ్రీబింఎఎ అనే ఒక ఫేక్ అకౌంట్ నుంచి ఎవరో ఆకతాయి చేసిన పోస్ట్ అది. అంతే తప్ప సై నుంచి కానీ బీసీసీఐ నుంచి కానీ అతడి రిటైర్మెంట్‌కు



సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సూర్య ప్రస్తుతం ముంబై టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు.

## స్పోర్ట్స్

### తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(ఌవర్ ఏఃఎష్ట) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు.హైదరాబాద్ వార్తలు అఫ్గానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫీ, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు.సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీజు+ూ158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది





# త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?.. నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యిండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యిండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు.. 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీూ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967